# ద్రావిడ విశ్వవిద్యాలయంలో జీవ సాంకేతిక శాస్త్ర సాంకేతిక పరిభాష నిఘంటువుల నిర్మాణం కార్యశాల ప్రారంభం





కుప్పం: యువ దర్శిని ప్రతినిధి: ద్రావిడ విశ్వవిద్యాలయం లోని సంగణక మరియు భాషాశాస్త్ర విభాగం జీవ సాంకేతికశాస్త్రం నంబంధించి తెలుగు మరియు కన్నడ పారిభాషా పదజాల నిఘంటువులు తయారు చేయడానికి ఈ నెల 7-11వ తారీకు వరకు కార్యశాల నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సమన్వయకర్త మరియు శాఖాధ్యక్షులు ఆచార్య వీజ కేశవ మూర్తి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలో భాగం అయిన శాస్త్రీయ మరియు సాంకేతిక పరిభాష కమిషన్ (జూు), అన్ని భారతీయ భాషలలో సాంకేతిక పరిభాషను అభివృద్ధి చేసే లక్ష్యంతో భారతదేశంలో స్థాపించబడింది. ఇరవైరెండు రాష్ట్ర గ్రంథ అకాడెమీలు / రాష్ట్ర టెక్స్ట్-బుక్ బోర్డులు/ విశ్వవిద్యాలయాల శాఖలు మొదలైనవి కూడా ఈ కమిషన్‌తో అనుబంధించబడి, జూు ద్వారా రూపొందించబడిన ప్రామాణిక పదజాలంతో హిందీ మరియు ఇతర భారతీయ భాషలలో విశ్వవిద్యాలయ స్థాయి టెక్స్ట్-బుక్స్ / రిఫరెన్స్ మెటీరియల్‌లను రూపొందించడానికి ఈ ప్రభుత్వ సంస్థ పూనుకుంది. ఇప్పటి వరకు, జూు వివిధ సబ్జెక్టులు మరియు వివిధ భాషలలో దాదాపు తొమ్మిది లక్షల సాంకేతిక పదాల పదజాలాన్ని ప్రామాణికం చేసింది. ఇది కాకుండా, జూు పెద్ద నంఖ్యలో డెఫినిషనల్ డిక్షనరీలు, గ్లోసరీలు, టెక్స్ట్-బుక్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ మరియు మోనోగ్రాఫ్‌లు, 'విజ్ఞాన్ గరిమా సింధు' మరియు 'జ్ఞాన్ గరిమా సింధు' అనే త్రైమాసిక జర్నల్స్ మరియు ఇలాంటి స్వభావం గల అనేక ఇతర రచనలను ప్రచురించింది. జూు వినియోగాన్ని పెంచడానికి మరియు ప్రాచుర్యం పొందేందుకు సమావేశాలు, కార్యశాలలు, సెమినార్లు, సింపోజియం, కాన్ఫరెన్స్‌లు, ఓరియంటేషన్ మరియు శిక్షణా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది.

ఈ కార్యశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఇన్-చార్జి విద్యా వ్యవహారాల డీన్, ఆచార్య జప్త్రూా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు నమాజానికి ఎంతో అవసరమని, ప్రాంతీయ భాషల అభివృద్ధిలో భాగమైన అందరినీ, తెలుగు మరియూ కన్నడ భాష మరియు విషయ నిపుణులను అభినందించారు.

ఉపాధ్యక్షులు ఆచార్య ా.జ. మల్లయ్య మరియు కులసచివులు ఆచార్య ఎ. కిరణ్ కుమార్, ఈ సందర్భంగా శుభాభినందనలు తెలియజేశారు. జూు డిప్యూటీ డైరెక్టర్ డా. అశోక్ సెల్వాత్కర్, తెలుగు మరియు కన్నడ భాషల నిపుణులు మరియు జీవ సాంకేతిక శాస్త్ర విషయ నిపుణులు. పి ఆర్ ఓ డాక్టర్ ఎం హరి కృష్ణ పాల్గొన్నారు.

# ద్రావిడ విశ్వవిద్యాలయంలో జీవ సాంకేతిక శాస్త్ర సాంకేతిక పరిభాష నిఘంటువుల నిర్మాణం కార్యశాల ప్రారంభం



గుడిపల్లి సెప్టెంబరు 7 వైజయంతి కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం లోని సంగణక మరియు భాషాశాస్త్ర విభాగం జీవ సాంకేతికశాస్త్రం సంబంధించి తెలుగు మరియు కన్నడ పారిభాషా పదజాల నిఘంటువులు తయారు చేయడానికి ఈ నెల 7వనుండి11వ తారీకు వరకు కార్యశాల నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సమన్వయకర్త మరియు శాఖాధ్యక్షులు ఆచార్య ఎం సి కేశవ మూర్తి తెలిపారు.

ఆయన మాట్లాడుతూ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖలో భాగం అయిన శాస్త్రీయ మరియు సాంకేతిక పరిభాష కమిషన్ ,సి ఎస్ టి టి  అన్ని భారతీయ భాషలలో సాంకేతిక పరిభాషను అభివృద్ధి చేసే లక్ష్యంతో భారతదేశంలో స్థాపించబడింది. ఇరవైరెండు రాష్ట్ర గ్రంథ అకాడెమీలు / రాష్ట్ర టెక్స్ట్-బుక్ బోర్డులు/ విశ్వవిద్యాలయాల శాఖలు మొదలైనవి కూడా ఈ కమిషన్‌తో అనుబంధించబడి, సి ఎస్ టి టీ ద్వారా రూపొందించబడిన ప్రామాణిక పదజాలంతో హిందీ మరియు ఇతర భారతీయ భాషలలో విశ్వవిద్యాలయ స్థాయి టెక్స్ట్-బుక్స్ / రిఫరెన్స్ మెటీరియల్‌లనురూపొందించడానికి ఈ ప్రభుత్వ సంస్థ పూనుకుంది. ఇప్పటి వరకు, సి ఎస్ టి టీ వివిధ సబ్జెక్టులు మరియు వివిధ భాషలలో దాదాపు తొమ్మిది లక్షల సాంకేతిక పదాల పదజాలాన్ని ప్రామాణికం చేసింది. ఇది కాకుండా,సి ఎస్ టి టి పెద్ద సంఖ్యలో డెఫినిషనల్ డిక్షనరీలు, గ్లోసరీలు, టెక్స్ట్-బుక్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ మరియు మోనోగ్రాఫ్‌లు, 'విజ్ఞాన్ గరిమా సింధు' మరియు 'జ్ఞాన్ గరిమా సింధు' అనే త్రైమాసిక జర్నల్స్ మరియు ఇలాంటి స్వభావం గల అనేక ఇతర రచనలను ప్రచురించింది. సి ఎస్ టి టి వినియోగాన్ని పెంచడానికి మరియు ప్రాచుర్యం పొందేందుకు సమావేశాలు, కార్యశాలలు, సెమినార్లు, సింపోజియం, కాన్ఫరెన్స్‌లు, ఓరియంటేషన్ మరియు శిక్షణా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తుంది.





ఈ కార్యశాల ప్రారంభోత్సవానికి  ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఇన్-చార్జి విద్యా వ్యవహారాల డీన్, ఆచార్య .ఏ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని, ప్రాంతీయ భాషల అభివృద్ధిలో భాగమైన అందరినీ, తెలుగు మరియూ కన్నడ భాష మరియు విషయ నిపుణులను అభినందించారు.

ఉపాధ్యక్షులు ఆచార్య ఎల్ సి మల్లయ్య  మరియు కులసచివులు ఆచార్య వి కిరణ్ కుమార్  ఈ సందర్భంగా శుభాభినందనలు తెలియజేశారు. సి ఎస్ టీ టి డిప్యూటీ డైరెక్టర్ డా. అశోక్ సెల్వాత్కర్, తెలుగు మరియు కన్నడ భాషల నిపుణులు మరియు జీవ సాంకేతిక శాస్త్ర విషయ నిపుణులు పాల్గొన్నారు.- డా. యం. హరి కృష్ణ, పి ఆర్ ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం

Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
# చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో

# జీవ సాంకేతిక పరిభాష

## నిఘంటువుల నిర్మాణ కార్యశాల



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబరు 07:**

కుప్పం నియోజకవర్గం గుడిపల్లిలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలోని సంగణక, భాషాశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జీవ సాంకేతిక శాస్త్రానికి సంబంధించిన తెలుగు, కన్నడ పారిభాషా పద జాల నిఘంటువుల నిర్మాణంపై ఐదు రోజుల కార్యశాల సోమవారం ప్రారంభమైంది. ఈ నెల 7నుంచి 11వ తేదీ వరకు నిర్వ హిస్తున్న ఈ కార్యశాలకు విభాగాధ్యక్షు లు, కార్యక్రమ సమన్వ యకర్త ఆచార్య ఎం.సి.కేశవమూర్తి నేతృత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన శాస్త్రీయ, సాంకేతిక పరిభాష కమిషన్ (జుటు) అధ్వర్యంలో భారతీయ భాషల్లో సాంకేతిక పరిభాషను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు వివిధ సబ్జెక్టులు, భాషల్లో సుమారు తొమ్మిది లక్షల సాంకేతిక పదాలను కమిషన్ ప్రామాణికం చేసిందన్నారు. డెఫినిషనల్ డిక్షనరీలు, గ్లోసరీలు, పాఠ్యపుస్తకాలు, రిఫరెన్స్ మెటీరి యల్ తదితరాలను కూడా ప్రచురిస్తున్నట్లు వివరించారు.కార్యశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి విద్యా వ్యవహారాల డీన్ ఆచార్య సీ.హెచ్. ఏ.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... ప్రాంతీయ భాషల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. తెలుగు, కన్నడ భాషా, విషయ నిపుణులను అభినందించారు. విశ్వవి ద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఎల్.సి. మల్లయ్య,కులసచివులు ఆచార్య వి. కిరణ్‌కుమార్ శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జుటు డిప్యూటీ డైరెక్టర్ డా. అశోక్ సెల్వాట్కర్‌తో పాటు తెలుగు, కన్నడ భాషా నిపుణులు, జీవ సాంకేతిక శాస్త్ర నిపుణులు పాల్గొన్నారు.